

సీఎం సమావేశంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాదరెడ్డి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 12 ఫిబ్రవరి 2025


## అశ్వ వాహనంపై శ్రీనివాసుడి



**తంబళ్లపల్లె ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీనివాసుని అశ్వ వాహనంపై ఊరేగించారు. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కి ఆగమ శాస్త్ర పండితులు కృష్ణ ప్రసాద్ భట్టార్, కృష్ణరాజు, రమేష్ స్వాములు వేద మంత్రోచ్ఛారణతో మంగళ వాయిద్యాలు, హరినామ సంకీర్తన, అన్నమయ్య కీర్తనల మధ్య స్వామి వారి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం స్వామివారిని అశ్వ వాహనంపై ఆలయ మాడవీధులు తోబాటు కోసువారిపల్లి పురవీధుల్లో అశేష జనవాహిని గోవింద నామ స్మరణల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కోలాటాలు, చెక్కభజనలు, హరి నామ సంకీర్తనలతో భక్తులను అలరించారు. ఈ కార్యక్రమాన్ని కోసువారిపల్లె ప్రజలు తిలకించి పరమానందం పొందారు.

# ఎస్సీ మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి చెందాలి



**రాయచోటి ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ రుణాలను పొంది జీవనోపాదులు మెరుగుపరచుకొని ఎస్సీ మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి చెందాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి పిజిఆర్ఎస్ హాలులో సెర్ప్, ఎస్సీ కార్పొరేషన్ మరియు ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘాలలో ఉన్న ఎస్సీ మహిళలకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం "ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన" పథకం పై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ స్వయం సహాయక సంఘాలలో ఉన్న ఎస్సీ మహిళల జీవనోపాదుల మెరుగుదలకు రాయితీతో వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నాయన్నారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 48 యూనిట్లకు రాయితీతో కూడిన వడ్డీ లేని రుణాలు రూ.74.50 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో లబ్ధిదారుల వాటా 10 శాతం రూ.7.50 లక్షలు, సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలికి రూ.50వేలు రాయితీతో రూ.24 లక్షలు, సేర్ఫ్ ఉన్నతి ద్వారా వడ్డీ లేని రుణం రూ. 43 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఇలాంటి మంచి పథకాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని వారి జీవనోపాదులను మెరుగుపరుచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం మంజూరైన రుణాలను మహిళలకు అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి దాసరి నాగార్జున, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను అర్జీదారులు

# సంతృప్తి చెందేలా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మార్వోలు, సర్వే శాఖ సిబ్బంది వీఆర్వోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీ సర్వే, రెవెన్యూ సదస్సుల అర్జీలు, పిజిఆర్ఎస్ అర్జీలు, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలు, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని, తాసిల్దార్ లందరూ ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను వీఆర్వోలతో మరియు గ్రామస్థాయి సర్వేయర్లతో సమీక్ష జరిపి అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. పలు మండలాలలో రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్జీలు పెండింగ్లో ఉన్నాయని, వాటినే త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రీ సర్వే గురించి మాట్లాడుతూ మండల సర్వేయర్లు అందరూ దృష్టి సారించి పెండింగ్లో ఉన్న రీ సర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జాయింట్ ఎల్పీఎంలలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్లు మరియు ఆర్డీవోను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పురోగతి సాధించేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ, సర్వే శాఖ ఏడి, ఎమ్మార్వోలు, రెవెన్యూ శాఖ సిబ్బంది, సర్వే శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం



బాధితులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్



పరిహారం విషయమై ప్రశ్నిస్తున్న బాధితులు

**ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

రాయచోటి చాగలమర్రి రహదారి పరిహారం విషయంలో రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ తెలిపారు. మంగళవారం స్థానిక కొత్తపల్లి పంచాయతీలో చాగలమర్రి రాయచోటి ఎన్.హెచ్ రహదారిలో భూముల కోల్పోయే వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో కోల్పోయే వారికి ఎకరాకు 1,08,16184 తో పాటు వ్యవసాయ బోరు ఉంటే దానికి ప్రత్యేక మొత్తం అందజేస్తామని వివరించారు. అగ్రికల్చర్, ల్యాండ్ కన్వర్షన్ లేకుంటే గజం రూ.2100 చొప్పున రిజిస్టర్ రేటు ప్రకారము పరిహారం అందిస్తామన్నారు. ప్రొద్దుటూరు ప్రాంతంలో ప్రైవేట్ మార్కెట్లో ఎకరా భూమి ఐదు నుంచి పది కోట్ల వరకు ఉందని దానికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రైతులకు భూ యజమానులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. సాయి కృప వెంచర్ లో 2.5 ఎకరాలు వెళుతుందని బాధితులకు సరైన న్యాయం చేయాలని సర్పంచ్ కోరారు. గండికోట ముంపు గ్రామాలకు ఇచ్చిన పరిహారాన్ని మాకు కూడా అందించాలని ఖాదర్ బాదు గ్రామ బాధితుడు మహబూబ్ తనగోడును వెలిబుచ్చారు. పొద్దుటూరు చుట్టుపక్కల నాలుగైదు కిలోమీటర్ల లోపు అగ్రికల్చర్ ల్యాండ్ లేదని ఫ్లాట్స్ వేసి అలానే లావాదేవీలు నడుపుతున్నట్టు ఇక్కడ భూమి ఎకరా ఐదు కోట్ల పైనే ఉంటుందని భూములు కోల్పోయిన బాధితులకు తగు న్యాయం చేయాలని దశమందం బాబు కోరారు. రోడ్డుకు సేకరించిన భూములకు కేటగిరిలుగా విభజించి పరిహారం ఇస్తామన్నారు. స్థలాలకు, భూములకు, గృహాలకు ధరలను నిర్ణయించి ప్రకటించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్ అన్నారు. కాగా బాధితులు పరిహారం పెంచాలని కోరగా, ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ వెంకటపతి, ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దార్ గంగయ్య, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ప్రభుత్వ అధికారులు భూములు కోల్పోయిన బాధితులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయే రైతులకు న్యాయం చేస్తాం

**జాయింట్ కలెక్టర్ అదితిసింగ్**



**వేంపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

జాతీయ రహదారి నాలుగు లైన్ల రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం పంపిణీలో న్యాయం చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లి లోని రెవెన్యూ కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సభా భవనంలో చాగలమర్రి రాయచోటి జాతీయ రహదారి నిర్మాణంలో భూములు, స్థలాలు, పక్కా గృహాలు కోల్పోయిన బాధితులతో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సమావేశం అయ్యారు. బాధితుల అభి ప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ అడిగి తెలుసుకున్నారు. నాలుగు లైన్ల రహదారిలో పంటలు పండే భూములు కోల్పతున్నామని కాబట్టి ఎకరాకు రూ.3కోట్లు ఇవ్వాలని జేసీని బాధితులు, రైతులు కోరారు. వేంపల్లెలో భూములకు విలువ పెరగడంతో అధికంగా ధరలు ఉన్నాయని దానికి తగ్గట్లు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని చెప్పారు. తక్కువ ధర ఇవ్వడం వలన రైతులు చాలా నష్ట పోతారని కాబట్టి అధికారులు ఆలోచించాలని పలువురు రైతులు జేసి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జాతీయ రోడ్డులో భూములు, స్థలాలు, గృహాలు కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఆమె రైతులకు చెప్పారు. రైతులు కోరే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఎవరూ నష్ట పోకుండా అధికంగా పరిహారం ఇప్పిస్తామని చెప్పారు. చాగలమర్రి రాయచోటి నాలుగు లైన్ల జాతీయ రహదారిలో వేంపల్లె మండలం వ్యాప్తంగా 127 మందికి చెందిన 42 ఎకరాలు వ్యవసాయ భూమి రోడ్డుకు సేకరించినట్లు చెప్పారు. ఎకరాకు రూ.32 లక్షలు ఇస్తామని భూములు కోల్పోయే బాధితులకు ఆమె తెలిపారు. రోడ్డుకు సేకరించిన భూములకు కేటగిరిలుగా విభజించి పరిహారం ఇస్తామని చెప్పారు. స్థలాలకు, భూములకు, గృహాలకు ధరలను నిర్ణయించి త్వరితగతిన అవార్డును ప్రకటిస్తామని చెప్పారు. గతంలో కూడా రెండు సార్లు లబ్ధిదారులతో సమావేశం నిర్వహించామని, ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, వాటిపై దృష్టి పెట్టాలని జేసికి విలేకరులు కోరగా కబ్జాకు గురైన భూములపై దృష్టి పెట్టాలని జిల్లాలోని ఆర్డీవోలకు ఇప్పటికే ఆదేశాలు కూడా ఇచ్చినట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు కూడా తీసుకొని భూములను వెనక్కి తీసుకోవడం జరుగుతుందని ఆమె చెప్పారు. రెవెన్యూ సిబ్బంది కూడా కబ్జాకు గ్కురైన భూములను పరిశీలించాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తహసిల్దారు హరినాథ్ రెడ్డి, ఆర్ఐ లోకేష్, విఆర్ఓలు, రైతులు బాధితులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో అంగరంగ వైభవంగా శ్రీరామ బ్రహ్మోత్సవాలు

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్టలో శ్రీరామ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పక్కాగా ఏర్పాటు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవో వి వీరబ్రహ్మం పేర్కొన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 5 నుండి 9వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో జరుగుతున్న జీర్ణోదరణ మరమ్మత్తు పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం జేఈవో అధికారులతో ఒంటిమిట్టలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం గత ఏడాది సెప్టెంబరు 6 నుండి 8వ తేదీ వరకు ఖిఖిబాలాలయంఖిఖి నిర్వహించినట్లు తెలిపారు. భారత పురాతత్వ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో పునరుద్ధరణ పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సకాలంలో ఆలయ పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని టిటిడి అధికారులను కోరారు. మార్చి 5 నుండి 9వ తేదీ వరకు ఆలయంలో మహా సంప్రోక్షణ నిర్వహించి, భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించనున్నట్లు తెలియజేశారు. కడప జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం త్వరలో జిల్లా అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. ఒంటిమిట్ట ఆలయ పునరుద్ధరణ పనులు, ఏప్రిల్ నెలలో జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో జేఈవో సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని వేసవి నేపథ్యంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం జేఈవో ఆలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు, కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ శ్రీ సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో శ్రీ పి.వి. నటేష్ బాబు, విజిఓ శ్రీమతి సదాలక్ష్మి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



సీతారాముల కళ్యాణ వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిటిడి జేఈఓ వీరబ్రహ్మం

# రైతులతో జాయింట్ కలెక్టర్ సమావేశం

**రాజుపాళెం, ఫిబ్రవరి11, ప్రభాతవార్త.**

వేంపల్లె చాగలమర్రి జాతీయరహదారి నిర్మాణంనకు భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారంనకు అంగీకరించకపోవటంతో పెంపుదల విషయంలో మండల పరిధిలోని కొ ర్రపాడు గ్రామంలో మంగళవారం జాయింట్‌కలెక్టర్ అధిదిసింగ్ రైతులతో సమావేశం నిర్వహించారు.పరిహారం పెంచాలన్న రైతుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని వీలున్నంతవరకు మేలు జరిగేలా చూస్తామన్నారు.రైతుల పంటపొలాలకురూ.అయిదు లక్షలు పెంచుటకు ఆమె అంగీకరించారు.ఈసమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనలమేరకు పరిహారం ప్రకటించామని దీనికి అభ్యంతరం ఏమిటని రైతులను కోరగా రైతులు పరిహారం ప్రవేటు మార్కెట్ విలువలతో పోల్చుకుంటే చాలా తక్కువని,ప్రధాన రహదారికి ప్రక్కన ఉన్నభూములు ఎకరం విలువ రూ.ఒకకోటి యాభైలక్షలు పైన పలుకుతున్నాయని,లోపల ఉన్నవాటికి రూ.ముప్ఫైలక్షల పైన ఎకరం విలువ ఉన్నదని దీని ప్రకారం రైతులు పరిహారం కోరుకుంటున్నారని తెలిపారు.ప్రక్క గ్రామాలలో ఇస్తున విధంగా మాకు పరిహారం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల క్రయవిక్రయాలు జరిగిన రిజిష్టర్ విలువలతో నిబందనలమేరకు పెంచుతారని ప్రవేటు విలువలను పరిగణలోకి తీసుకోరన్నారు.రహదారి నిర్మాణంతో ఎదురైయ్యేవర్షం నీటి సమస్య,పోలాలకు వెళ్ళు దారుల విషయం వంటి సమస్యలను జాతీయరహదారి అధికారులతో మాట్లాడి సమస్యలు లేకుండాపరిష్కరిస్తామన్నారు.రహదారి నిర్మాణం వలన రైతులకు తగున్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో జాతీయరహదారి డిప్యూటి కలెక్టర్ వెంకటపతి,ఆర్‌డిఓ సాయిశ్రీ,తాసిల్దార్ వెంకటేశ్వర్లు,సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి,డిప్యూటి తాసిల్దార్ మనోహర్‌రెడ్డి,విఆర్‌ఓ అశోక్‌కుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతుల సమస్యలను తెలుసుకుంటున్న జాయింట్‌కలెక్టర్ అధిదిసింగ్




## ఇంటింట న్యాయ ప్రచారం

**కడప లీగల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, గౌరవ ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జి.శ్రీదేవి, ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి న్యాయ ప్రచారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. పుట్టినప్పటి నుంచి 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలకు సంబంధించిన సమస్యల గుర్తింపు మరియు నివారణ కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని ప్రత్యేక పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటా న్యాయ ప్రచారంలో జిల్లా వ్యాప్తంగా 5622 గృహాలను విజిట్ చేయడం జరిగిందన్నారు. అందులో 94 మంది ఎదుగుదల లోపాలున్న పిల్లలను గుర్తించడం జరిగింది. వారికి కడప మరియు ప్రొద్దుటూరులో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రం జిల్లా బాలల భవిత కేంద్రాన్ని సంప్రదించాల్సిందిగా తెలిపారు. కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఏఎన్‌లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, వైద్యాధికారులు, భవితా సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా పట్ల ఎస్ఎఫ్ఐచే నిరసనలు



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**
భారతీయుల పట్ల అమెరికా వ్యవహరిస్తున్న దుష్చర్యలు నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం పట్టణంలో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సర్వేపల్లె నరసింహా మాట్లాడుతూ అమెరికాలో వలసదారులుగా ఉన్న భారతీయులకు కాళ్ళు, చేతులకు సంకెళ్ళు వేసి యుద్ధ ఖైదీలుగా పంపడం తగదన్నారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలని నిబంధనలు ఉన్నాయన్నారు. ప్రధాన మోడీ అనుసరించిన ఆర్థిక విధానాలు నిరుద్యోగాన్ని పెంచి పోషించడం వల్లే గత్యంతరం లేక భారతదేశ యువత వలస వెలుతున్నారన్నారు. వికసత్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదన్నారు. ముఖ్యంగా మేక్ ఇండియా పేరుతో దేశంలో ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ గడిచిన ఇన్నాళ్ళలో ఎక్కడా అమల చేయలేదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిపోతోందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అఫ్రీద్, జయబాబు, షమీం, నాని, విష్ణుగణేష్, నరసింహులు, బాలసాయి, రితీస్, సందీప్, కేశవ, చరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం స్వాధీనం

**రామసముద్రం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**
మండలంలోని కురిజల గ్రామంలో కర్నాటక మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ మాట్లాడుతూ గూకుంట పంచాయతీ, గొల్లపల్లె గ్రామానికి చెందిన బాలరా అనే వ్యక్తి కర్నాటక మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం రావడంతో, అతని వద్ద నుంచి రూ.1920ల విలువ గల 48టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోనదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి



రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**
మదనపల్లె మండలం, పోతబోలు పంచాయితీలోని సచివాలయాన్ని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అమర్‌నాథ్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. సమయపాలన పాటిస్తూ, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని, తాగునీటిసమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన వీర మహిళపై ఫైర్

**సుండుపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:**



జనసేన మహిళా కార్యకర్త రెడ్డీరాణి మాజీ మంత్రి శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని విమర్శించే స్థాయి కాదని, వాటికి స్పందించి పత్రిక ప్రకటన ఇస్తే పోలీస్ కేసు పెట్టడం సమంజసం కాదని సుండుపల్లి వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ రామస్వామిరెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ రహిమాన్ ఖాన్, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డిలు ధ్వజమెత్తారు. సుండుపల్లిలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ విమర్శలకు పోలీసు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాను విడుదల చేసిన పత్రిక ప్రకటనలో సదరు కార్యకర్త పేరు కూడ తాము బహిరంగం చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో అధికారంలో వున్న వారు మండల అభివృద్ధికి పాటుపడాలని హితవు ఫలికారు వాటిని గాలికోదిలేసి ప్రజాదరణ కలిగిన నాయకులపై బురదజల్లాలని చూస్తే ఉరుకోమన్నారు.

## బీసీలు అభ్యున్నతే తెదేపా లక్ష్యం



**ములకలచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**
బీసీలు అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు అన్నారు. మంగళవారం ములకలచెరువు టిడిపి కార్యాలయం నందు సీఎం చంద్రబాబు చిత్రపటానికి తెదేపా నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్లకు నిధులు ఏర్పాటు చేయడమే కాకుండా బీసీలకు పెద్దపీట వేసి 2024 25వ ఆర్థిక సంవత్సరానికి గాను 897 కోట్లు బీసీల సంక్షేమం కోసం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ వడ్డెర సాధికారిక అధ్యక్షులు దేరంగుల నారాయణ, ముటుకు శివ, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి మ స్తాన్, తిమ్మరాయుడు, నరసింహులు, ఎర్రగుడి సురేష్, కెవి రమణ, భజంత్రీ రామానుజులు, రవిచంద్ర, కట్టాహరి, సుబ్బి నాయుడు, కృష్ణమూర్తి, రాఘవ రెడ్డి, గోపాల్ రాజు, గంగాదేవి, అయూబ్,వెంకటరెడ్డి బాల కృష్ణ, ఎర్రంరెడ్డి, శివ నారాయణ, రామచంద్ర, సికిందర్, ప్రభాకర, కట్టా నాగరాజు, పాలరా ము వేణుగోపాల్, భాస్కర్ రెడ్డి, పిడుగు రెడ్డప్ప, రామచంద్ర, మోలాలి, మో లా, డి.శ్రీనివాసులు, రెడ్డప్ప నరసింహులు, సాయి, బుర్ర రమణ, చంద్రమోహన్ రెడ్డి, వెంకటమల్లు, చలపతి, రవి నాయుడు, సోమశేఖర్ రెడ్డి, మునుస్వామి, ప్రదీప్, రాము, లక్ష్మీపతి, ఎల్లప్ప, సిద్ధారెడ్డి, తాతప్ప, షఫీ మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పులివెందులను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానిదే

**పులివెందుల రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :**



14 సంవత్సరాలు సీఎం గా చేసిన చంద్రబాబు కూడా కుప్పంను పులివెందుల తరహాలో అభివృద్ధి చేయలేకపోయారని వైఎస్ఆర్ సిపీ యువ నాయకుడు వి. రామ లక్ష్మణ్ రెడ్డి అన్నారు. పులివెందుల లో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పులివెందులకు ఎన్ని కోట్లు అభివృద్ధి కి విడుదల చేశారో టీడీపి నేత బీటెక్ రవి చెప్పాలనీ ఆయన అన్నారు. ఇప్పటికీ అధికారం లేకపోయినా మా నాయకులు జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి చొరవతో ఎంపీల నిధులతో ఆగిన పులివెందుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పులివెందుల ప్రతిష్టను దెబ్బ తీసిన నీచ సంస్కృతి బీటెక్ రవిదే అన్నారు. పులివెందులలో మిగిలిన 5 శాతం యుజిడి పనులు వాటర్ గ్రిడ్ పనులు స్మశాన వాటిక పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఈ తొమ్మిది నెలల్లో ఎంత మేర నిధులు పులివెందులకు బీటెక్ రవి తెప్పించారో చెప్పాలని అన్నారు. ఇక పులివెందుల అభివృద్ధి ఎవ్వరి హయంలో జరిగింది అనేది చిన్న పిల్లాడిని అడిగిన చేప్తారని, కవ్వింపు చర్యలు మానుకుని అభివృద్ధి కొనసాగించడం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు.

## దుకాణాలు సీజ్ చేసిన కమిషనర్



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్, ప్రభుత్వ భవనాల పన్నులను, నీటి పన్నుల బకాయిలు మొత్తం 23 కోట్ల మేర ఉన్నాయని, వాటి వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. పట్టణంలో మంగళవారం మొండి బకాయిలు గా ఉన్న పలు దుకాణాలను కమీషనర్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. నిర్ణీత గడువులోగా పన్నులను చెల్లించకపోతే కుళాయి, కరెంట్ కనెక్షన్ లను కట్ చేస్తామని కమిషనర్ హెచ్చరించారు

## పెన్షనర్ల సంఘంచే ఉచిత కంటి వైద్య శిబిరం

**పీలేరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు వగళ్ళ చంద్రా రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక తహాశీల్దారు కార్యాలయం ఎదురుగా ఉన్న పెన్షనర్ల సంఘం కార్యాలయంలో తిరుపతిలోని అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ వైద్య బృందం బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఎంప్లాయీస్ హెల్త్ కార్డ్ దారులకు ఉచిత శుల్కం ఆపరేషన్లు చేయబడుతాయని, అలాగే ఆరోగ్యశ్రీ కార్డ్ దారులకు కూడా ఉచిత కంటి ఆపరేషన్లు చేయబడుతాయని పేర్కొన్నారు. ఆపరేషనుకు ఎంపికైన వారిని వైద్య శిబిరం రోజే హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 9390053731కు సంప్రదించాలని సూచించారు. కంటి పరీక్షల కోసం వచ్చే వారు విధిగా హెల్పార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్, ఆధార్ కార్డ్ తీసుకు రావలన్నారు.

## సత్తా చాటిన వేదవ్యాస విద్యార్థులు



**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
యోగి వేమన యూనివర్సిటి డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ వేద వ్యాస డిగ్రీ కాలేజి విద్యార్ధినీ, విద్యార్థులు యూనివర్సిటి స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వర రెడ్డి తెలిపారు. మొదటి సెమిస్టర్ బియస్సీ విభాగంలో డి. నరేంద్ర 10 /10 , యు. యస్. లైబా 10 /10 , జి. మద్దిలేటి 9.5, యస్. రేణుక 9.5, ఎ. సుప్రజ 9.0, యస్. సాయి వెంకట్ 9.0, టి. మానస 9.0, బి.కామ్ (కంప్యూటర్ ) విభాగంలో జి. అనిత 9.5, జి. హరిత 9.5, యస్. సబీనా బీ 9.0, యస్. రబియా 9.0, యస్. శిరీన్ 9.0, మూడవ సెమిస్టర్ బియస్సీ విభాగంలో సి. సునంద 9.65, జి. గౌస్ బి 9.40, డి. ప్రణీత 9.35. బి.కామ్ (కంప్యూటర్) విభాగంలో డి. నీరజ 9.0, బి. అనిత 8.95, కె. పూజిత 8.95, పి. భారతి 8.90. ఐదవ సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో యస్. చాంద్ బి 9.33, యు.నాగేశ్వరి 9.13, ఎ. నాగ సుష్మిత 9.08. యం.యస్.సియస్ విభాగంలో ఎం. పూజిత 9.03, జి. జ్యోతి స్వరూప్ 9.02, యస్. మహమ్మద్ అల్తాఫ్ 8.77. బి.కామ్ (కంప్యూటర్) విభాగంలో ఎస్. అతిఫా బాను 8.81, బి. షామీరా 8.59, వై. శరణ్య రెడ్డి 8.54. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శన రెడ్డి, యన్.యస్.యస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజ, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## టిడిపి పాలనలో కడప అభివృద్ధి



**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**
కడపను సుందరనగరంగా తీర్చిదిద్దేందుకు కడప ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ మాధవి రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి లు కష్టపడి పని చేస్తున్నారని 28వ డివిజన్ టిడిపి యువ నాయకుడు బి.అబ్దుల్లా కొనియాడారు. మంగళవారం కడప నగరం 28వ డివిజన్ హబీబుల్లా స్ట్రీట్, బీకేం స్ట్రీట్, శారదా నిలయం, వాసవి అపార్ట్మెంట్ల వద్ద దెబ్బతిన్న రోడ్లను కమిషనర్ మనోజ్ రెడ్డితో కలిసి అబ్దుల్లా పరిశీలించారు. అనంతరం రోడ్డు మరమ్మత్త పనులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు పనులు చేపట్టారు. గత ఐదేళ్లల జగన్ ప్రభుత్వంలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని ఆయన దుయోపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డిల సహకారంతో డివిజన్లో దెబ్బతిన్న రోడ్లు డ్రైనేజీ పనులను చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నగరాన్ని స్వచ్ఛ నగరం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్, స్థానిక ప్రజలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## కొండలరావుపై కేసు నమోదు చేసిన పోలీసులు

**సిద్దవటం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
సిద్దవటం ఆకులవీధికి చెందిన రైతు చలపాటి రామసుబ్బయ్య శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా సిద్దవటం, భాకరాపేట రహదారి, మూలపల్లె క్రాస్ సమీపాన కడప వైపు నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో బలమైన గాయాలు తగిలాయి. వైద్య సేవలు కోసం స్థానిక వైద్యశాలకు తరలించి వైద్యులు చికిత్స అనంతరం కడప రిమ్స్‌కు తరలించారు. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన చలపాటి రామసుబ్బయ్య(65) పొలాల వద్దకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని సిద్దవటం వైద్యశాల నుంచి కడప రిమ్స్‌కు మెరుగైన వైద్య సేవల కోసం శనివారం తరలించామని వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్య సేవల కోసం తిరుపతి స్విమ్స్‌కు తరలించామని ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి సంబంధించిన కుటుంబ సభ్యులు భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు మంగళవారం పొట్టి శ్రీరాములు జిల్లా మర్రిపాడు మండలం జూకుంట గ్రామానికి చెందిన కొండలరావుపై కేసు నమోదు చేశామని ఏఎస్సై బాబయ్య తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో మస్తాన్వలి దర్గాకు చాదర్ సమర్పణ



చాదర్ సమర్పిస్తున్న దృశ్యం

**వాల్మీకిపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**
స్థానిక ప్రాచీన హజ్రత్ ఖ్వాజాపీర్ మస్తాన్వలి దర్గా ఉరుసు మహోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం హజ్కమిటీ డైరెక్టర్ ఖాదర్ బాషా, మదనపల్లె కొత్తిళ్ల పంచాయతీ సర్పంచి ఇర్ఫాన్, టెలికాం జిల్లా సభ్యులు కరీముల్లా తదితరులు హాజరై మస్తాన్వల్లి దర్గాకు భక్తిశ్రద్ధలతో చాదరు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అంతకు మునుపు దర్గా కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం వారు మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దర్గాకమిటీ సభ్యులు సంధానిబాషా, గౌస్బాషా, మతపెద్దలు సయ్యద్బాషా, ఖలందర్, యూసుఫ్, సాధిక్ పాల్గొన్నారు

## వైసీపీ నుండి 10 కుటుంబాలు టిడిపిలో చేరిక



**వేంపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**
వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీకి చెందిన 10 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపి పార్టీలో చేరారు. వేంపల్లి లోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహం ఆవరణంలో మంగళవారం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపి పార్టీలోకి క్రిష్టియన్ కాలనీకి చెందిన బాబు, రమేష్, సురేష్, గంగరాజు, విజయ్, రాజు, రమేష్, బాబు, ఆశోక్, సురేంద్ర తదితరులు చేరారు. దీంతో వారందరికి వేంపల్లి మండల టిడిపి పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి వైసీపీ నుండి టిడిపిలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. కాబట్టి వైసీపీ నుండి టిడిపిలో చేరిన ప్రతి కార్యకర్త సైనికుడిగా పార్టీ కోసం పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి లోకీ చేరేందుకు వైసీపీ కార్యకర్తలు, నాయకులు వస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలకు ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## విద్యుదాఘాతంతో తల్లీ, కొడుకు మృతి



**బద్వేలు ,ఫిబ్రవరి 11 ప్రభాత వార్త**
నియోజకవర్గంలోని బి.కోడూరు మండలంలో విద్యుదాఘాతంతో తల్లి, కుమారుడు మృతి చెందిన సంఘటన పట్ల బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు ఒకే ఇంట్లో తల్లి, కుమారుడు చనిపోవడం తీవ్రంగా కలచివేసిందని విద్యుత్ పట్ల రైతులు తగిన జాగ్రత్త వహించాలి అని పేర్కొన్నారు. కరెంట్ షాక్ తో మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్కును ఎలక్ట్రి క్ డిపార్ట్మెంట్ వారిచే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తో మాట్లాడి కూటమి ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

## కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో జాబ్ మేళా

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి11 ప్రభాతవార్త:**
ఈ నెల 13 వ తేదీ గురు వారము జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళలో హెటెరో లాబ్స్ లిమిటెడ్, స్పీకింగ్ ట్రీ, న్ఐటి(ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు) పాల్గొంటుందని జేకేసి కో ఆర్డినేటర్ సిహెచ్.రాము తెలిపారు. ఐటిఐ ఫిట్టర్/ఇంటర్మీడియట్/డిగ్రీ/బి.టెక్/మాస్టర్ డిగ్రీ, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ జాబ్ డ్రైవ్లో పాల్గొనదలచిన అభ్యర్థులు బయోడేటా/రెస్యూమ్/ఆధార్/పాన్ కార్డుతోపాటు సర్టిఫికేట్ ల జెరాక్సు ప్రతులతో హాజరు కావాలని కోరారు. వివరాలకు కళాశాలలోని జేకేసి మెంటార్లు డా.ఎన్. సారధి 9347256400, సివి.రవీంద్రా రెడ్డి 9390052901 సంప్రదించాలన్నారు.

## జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి లక్ష్మీపతి



**తంబళ్లపల్లె ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండలం లోని సచివాలయ ఉద్యోగులు మారుమూల గ్రామాలలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని అన్నమయ్య జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి లక్ష్మీపతి సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని కుక్క రాజు పల్లి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, సచివాలయ సిబ్బంది పనితీరు, సిటిజన్ బోర్డు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల ను ప్రజలకు అందించడానికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేయాలని సూచించారు. సచివాలయ పరిధిలోని గ్రామాలలో తాగునీరు సమస్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అదేవిధంగా పారిశుధ్యం, వీధిలైట్లు, మౌలిక సదుపాయాలు కల్పనలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సిబ్బంది సకాలంలో హాజరై గ్రామాలలోని ప్రతి గడపను సందర్శించి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట కార్యదర్శి అనిత, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రికార్డులు పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి

**సిద్దవటం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**



మండలంలోని మాధవరం-1 గ్రామ సచివాలయం లో మంగళవారం డివిజనల్ పంచాయతీ అధికారి విజయ్ భాస్కర్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి మాట్లాడుతూ గ్రామంలోని ఎస్కే ఆర్ నగర్‌కు చెందిన గంజి సుబ్బరాయుడు కొన్ని రికార్డులపై గత ఏడాది డిసెంబరు 15వ తేదీ ఫిర్యాదు చేశారని రికార్డులు పరిశీలించి 2018-19 తీర్మానం, రిజిస్టర్, ఎం.బుక్, క్యాష్ రిజిస్టర్ సంబంధిత పత్రాలు తనిఖీలు చేసి రికార్డులు తీసుకువెళ్తున్నామని అన్నీ పరిశీలించి నివేదిక తెలియజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో విశ్వనాథ్‌రెడ్డి, మండల విస్తరణాధికారి మొహతాజ్ యాస్మిన్, గ్రామ పంచాయతీ సెక్రటరీలు లక్ష్మీనరసయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

## 39మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు



**దువ్వూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద మంగళవారం 39మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు సురేష్ బాబు, హేమలత, వికసిత, ఏ.తేజ లు తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు 39మంది గర్భిణిలు పాల్గొనగా వారికి ఎత్తు, బరువు, రక్త పరీక్షలు, షుగర్ వంటి పరీక్షలను నిర్వహించి మందుల ను అందజేశారు. ఈ సంధర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చిన పోషకాహార పదార్థాలు వినియోగించు కోవాలని అన్నారు. ప్రతి రోజు ఆకుకూరలు తీసుకోవాలని తెలిపారు. వీరిలో 29మంది గర్భిణీ స్త్రీలు హై రిస్క్ ఉండగా వారికి స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి కాన్పులు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, బయన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

**దువ్వూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**



కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖ అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రిజిస్ట్రి పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత సొంత భూమి గల ప్రతి రైతుకు 12అంకెలతో గుర్తింపు సంఖ్య ఇస్తారన్నారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొంద దానికి అధికారిక గుర్తింపుగా ఉంటుందన్నారు. సొంత భూమి గల ప్రతి రైతు దీనిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ గుర్తింపు సంఖ్య ద్వారా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, యంత్ర సేవా పథకం, మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు, ఎరువులు తదితర వాటిని పొందే అవకాశం ఉంటుందన్నారు. నమోదు చేసుకోవాల్సిన రైతులు ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధానిత ఫోన్ నెంబర్, భూమి రికార్డుల వివరాలు తదితర వాటిని తీసుకొని రైతు సేవా కేంద్రం వద్ద నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ఏఓ తెలిపారు.

## కార్యదర్శి నియామకం

**దువ్వూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**



మేజర్ గ్రామ పంచాయతీ అయిన దువ్వూరుకు ఇంచార్జ్ కార్యదర్శిగా సత్య నారాయణను నియమించారు. ఇతను ప్రస్తుతం కానగూడూరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ దువ్వూరుకు ఇంచార్జ్‌గా నియమించారు. మంగళవారం ఇంచార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే పంచాయతీ విస్తరణ అధికారి హరికృష్ణ సెలవులో ఉండటంతో ఇంచార్జ్ పంచాయతీ విస్తరణ అధికారిగా ప్రస్తుతానికి సత్యనారాయణను నియమించారు. జిల్లా పరిషత్ అధికారులు ఆదేశాలతో బాధ్యతలు చేపట్టినట్లు సత్యనారాయణ తెలిపారు. ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను అందుబాటులో ఉండి అందజేస్తానన్నారు.

## గర్భిణీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి



**కొండాపురం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**
గర్భిణీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి అని రెడ్డి వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు ఒంటెద్దు రామలింగారెడ్డి. అన్నారు. కొండాపురం పట్టణంలోని ప్రభుత్వ వైద్య శాలలో గత ఏడాది కాలంగా ప్రతినెలా "రెడ్డి వెల్ఫేర్ సొసైటీ" ఆధ్వర్యం లో గర్భవతులకు పౌష్టికాహార భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఎస్. తిమ్మాపురం గ్రామానికి చెందిన రెడ్డి వెల్ఫేర్ జాతీయ అధ్యక్షుడు ఒంటెద్దు రామలింగా రెడ్డి సతీమణి స్వప్న జ్ఞాపకార్థం గర్భ వంతులకు, ఆశ వర్కర్లకు, సాదారణ రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి పౌష్టికాహార ఏర్పాటుకు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. రెడ్డి వెల్ఫేర్ సొసైటీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలమూరు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన ఒంటెద్దు రామలింగారెడ్డికి, అయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మీ కుటుంబం మరిన్ని సేవా కార్యక్రమాలు విరివిగా చేస్తూ సమాజానికి మరింత సేవ చేయాలని, అలాగే ఒంటెద్దు స్వప్న ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సుజాత, డాక్టర్ సాంబశివా రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, రెడ్డి సంఘము నాయకులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం భార్యను గెంటివేత

### న్యాయంకోసం పోలీసులను ఆశ్రయించిన భార్య

**రామసముద్రం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**
12సంవత్సరాల క్రితం వివాహం జరిగి, ఇద్దరు పిల్లలు కలిగినా అదనపు కట్నం కోసం భర్త భార్యను గెంటివేసిన సంఘటన మండలంలో చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. రామసముద్రం మండలం ఊలపాడు పంచాయితీ నరసాపురం గ్రామానికి చెందిన శంకరప్ప కుమారైను కర్నాటక రాష్ట్రం కోలార్‌జిల్లా విపాల్యగ్రామానికి చెందిన వెంకటరమణకు గత 12ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు కలిగారు. ఇప్పుడు ఏం బుద్ధి పట్టిందో ఏమోకాని అధనంగా డబ్బుల కావాలని భార్యను శారీరకంగా, మానసికంగా వేధిస్తూ చివరకు ఇంటినుండి బయటకు గెంటివేశాడు. దీనిపై భార్య రామసముద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఎస్ఐ రవికుమార్‌కు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ ఇరువురిని పిలిపించి విచారించనున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో రాణించిన సాత్విక్

**చిట్వేలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**




పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లు రెండవ తరగతి చదువుతూ తక్కువ సమయంలో గణిత సమస్యలను పరిష్కరించే అబాకస్ పోటీలలో రాణించి అందరిచే అభినందనలు పొందాడు కావేటి సాత్విక్ కుమార్ వివరాలలోకెళితే స్థానిక మండల పరిధిలోని నేతివారి పల్లి ఎస్టీ కాలనికి చెందిన కావేటి.సుబ్బరాయుడు (విద్యుత్ లైన్ మెన్), మహేశ్వరి కుమారుడైన సాత్విక్ కుమార్ (7) రైల్వే కోడూరు గౌరీ శంకర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 2వ తరగతి చదువుతూ ఇటీవల జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచాడు. కాగా ఆదివారం విజయవాడ విశ్వం ఎద్యుకేషన్ సంస్థ వారు గణితంలో పిల్లల ప్రావీణ్యతను కొలమానంగా నిర్వహించే అబాకస్ పోటీలలో జూనియర్ లెవెల్ 2 నందు మేటిగా నిలిచి అందరిచే శభాష్ అనిపించుకున్నాడు. సాత్విక్ కుమార్ విజయం పట్ల పాఠశాల యాజమాన్యంతో పాటు,తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

**CHANGE OF NAME**
I,Syed Sabdarunnisa W/o Syed Ismail R/o D.No:63/184-2, Ravindra Nagar, Akkayapalli, Y.S.R.Dist., A.P.,- 516003. My Daughter Name changed from S.Anjum Bhanu(Old Name) to **SYED HUSNA ANZUM** (New Name).

## దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 11 ప్రభాత వార్త

దీర్ఘకాలిక దళిత బాధపడుతున్న మానవ కుటుంబ సభ్యులు వైద్య ఆరోగ్య శాఖలో గతంలో పనిచేసిన కే.ఎస్.వరప్రసాద్ గత తొమ్మిది నెలల నుండి మెదడు, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని ఆసుపత్రిలో అలాగే ప్రస్తుతం తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాల్లో ఉన్నారు. ఇప్పటివరకు సుమారుగా రూ 50 లక్షలు వైద్యానికి ఖర్చు చేశారని ఇంకా వైద్యానికి డబ్బులు అవసరమని వర ప్రసాద్ కుమారుడు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్కిరెడ్డిపల్లి శాఖ వారిని సంప్రదించగా వెంటనే వారు స్పందించి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 5000, వై ప్రసాద్ యాదవ్ 5000, కే.బలరాం రాజు 2000, బి దేవేంద్ర 2000, ఇ.వి. కృష్ణ చైతన్య రెడ్డి 2000, డి.రామచంద్ర 1000 రూపాయలు మొత్తం 17000 రూపాయలను వరప్రసాద్ కుమారుడికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా కేంద్ర కమిటీ సభ్యులు వై ప్రసాద్ యాదవ్, చైర్మన్ బాలసుబ్రమణ్యం, అధ్యక్షులు ఎస్.ఎం.డి షఫీ నాయక్, కోచైర్మన్ శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ.రామచంద్ర, కన్వీనర్ శివయ్య, జిల్లా సభ్యులు కృష్ణ చైతన్యరెడ్డి, వివి రమణ రావు, కోశాధికారి పి రవికుమార్, పకీరయ్య పాల్గొన్నారు.

## విద్యార్థినులకు పోలీస్ చట్టాలపై అవగాహన



బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపాలిటీ పరిధి కోటవీధి బాలికల హాస్టల్లో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి అవగాహన కల్పించారు, అనంతరం అర్బన్ ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు, మహిళలపై జరుగుతున్న అగాయిత్యాల, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాలను గురించి, సమాజంలో జరుగుతున్న దొంగతనాలు, సైబర్ నేరాలు, ఏటీఎం మోసాలు జరిగే విధానం వివరించి విద్యార్థునిలకు సమాజం పట్ల అంకితభావంతో మేలగాలని గురవులను మరియు పెద్దలను గౌరవించాలని చదువు పట్ల శ్రద్ధ పెంపొందించుకొని క్రమశిక్షణగా మెలగాలని తెలియజేయడమైనది. ఎక్కడైనా ఏమైనా విద్యార్థులకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చే వారి సమస్యలను పరిష్కరించే విధంగా తాము కృషి చేస్తామని అనంతరం వారికి పోలీస్ చట్టాల గురించి మహిళల సత్ప్రవర్తం ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అందరూ స్నేహితుభావంతో కలిసి మెలిసి చదువుకొని చదువుకున్న కళాశాలలకు మరియు తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు, కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకట రమణారెడ్డితో పాటు పాల్గొనడం జరిగింది.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నిత్యం ప్రమాదాలు

బ్రహ్మంగారి మఠం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :





పోరుమామిళ్ల మైదుకూరు ప్రధాన రహదారి మరమ్మత్తుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతూ అనేకమంది ప్రాణాలు కోల్పోతూ, గాయలపాలు అవుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఎద్దోడుగు కణం దగ్గర బ్రిడ్జి కోసం తీసిన గుంతలో ఒక వ్యక్తి ప్రమాదనికి గురైన ప్రాంతాన్ని వారు పరిశీలించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎద్దోడుగు కణం దగ్గర బ్రిడ్జి నిర్మాణం కోసం గుంతలు తీసి అక్కడ ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తురని ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని చేయాల్సి వస్తుందాన్నారు. ఈ రహదారిలో ప్రమాదనికి గురై గాయాలపాలైన వారికి అయ్యే పూర్తి మెడికల్ ఖర్చులు కాంట్రాక్టర్ బరాయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గోవింద్, అరవింద్, దేవ, ప్రదీప్, రవి, వీరలు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు ఆర్టీసీ బస్సు సర్వీసులు





అరుణాచలకు ప్రత్యేక బస్సలను ప్రారంభిస్తున్న డీఎం నిర్మల

పీలేరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

ప్రయాణీకులు, యాత్రికులకు సౌకర్యంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నామని పీలేరు డీఎం పి. నిర్మల తెలిపారు. మాఘమాసం పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి అరుణాచలంకు ప్రత్యేక బస్సు సర్వీసులను పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ పుణ్యక్షేత్రాలకు తీర్థయాత్రల కోసం వెళ్లే భక్తులకు సౌకర్యార్థంగా బస్సు సర్వీసులు నడుపుతున్నామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సౌకర్యం, సురక్షితమైందని, యాత్రికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐ సుబ్బమ్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేకుల షెడ్డును పడగొట్టిన గుర్తు తెలియని వ్యక్తి

### దోషులను శిక్షిస్తామంటున్న డి.ఎస్.పి



మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబుపై సోమవారం రాత్రి దాడికి యత్నించిన ఘటన మరువకనే నీరుగట్టువారిపల్లె, మాయాబజార్లో ఉండే టీడీపీ రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి నడుపుతున్న ఫ్యాన్సీ స్టోర్ ముందు ఉన్న రేకుల షెడ్డును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఫాన్సీ స్టోర్ వద్దకు ముందున్న రేకుల షెడ్డును ధ్వంసం చేశారు. తెలుసుకున్న శ్రీరామ చిన్నబాబు దుకాణం వద్దకు వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. స్థలానికి చేరుకున్న డిఎస్పి కొండయ్య నాయుడు, సిఐ రామచంద్రులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడిన ఎవరినైనా వదిలిపెట్టె ప్రసక్తే లేదని డి.ఎస్.పి తెలిపారు.

## ఆక్రమణలపై సమగ్ర విచారణ

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ డిమాండ్

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో రెవిన్యూ అధికారులు సమగ్ర సర్వే చేసి వాస్తవాలను ప్రకటించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత రెవెన్యూ సభలలో బోయినపల్లి గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు వచ్చి తూతూ మంత్రంగా అతను తొలగించారని పేర్కొన్నారు. కాంపౌండ్ పడగొట్టి పిల్లర్స్ ఎందుకు తొలగించ లేదని ప్రశ్నించారు. సమగ్ర సర్వే చేసినప్పుడే దానికి న్యాయం చేకూర్చిన వారవుతారన్నారు. కళాశాల ఆనుకొని ఉన్న కాంపౌండ్ను తొలగిస్తే అది చెరువు తొట్ట భూమి అయినప్పుడు కళాశాలకు వెళ్లే రహదారి కూడా చెరువు తొట్టులోకి రాదా అని ప్రశ్నించారు. రోడ్డుకు ఇరు వైపులా ఉన్న కాంపౌండ్ రోడ్డు కూడా చెరువు తొట్టలేక వస్తుందా లేదా రెవెన్యూ అధికారులు సమగ్రమైన వివరాలతో ఒక బోర్డు అక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ భూమితో పాటు కళాశాల పైన అనేక రకాల భూములు ఆక్రమించుకున్నారని ఫిర్యాదులున్నాయని వాటన్నిటి పైన కూడా సమగ్ర సర్వే చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు రమణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు తగిన మద్దతు ధర కల్పించడమే నరేంద్ర మోడీ లక్ష్యం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



దేశంలో దళారీ వ్యవస్థను రూపుమాపి రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించి న్యాయం చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో కంది పంట రైతులకు కనీసం 7,550 రూపాయల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు కల్పిస్తూ ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఏపీ మార్క్ ఫెడ్ అనుసంధానంతో నాఫెడ్ ద్వారా కందులను కొనుగోలు చేసేందుకు రాజుపాలెం మండలానికి చెందిన కుముద్వితి నది తీర ప్రాంత రైతుల ఉత్పత్తి సంఘము నకు కందులు కొనుగోలు చేసేందుకు అనుమతి ఇవ్వడం అభినందనీయమన్నారు. కేవలం రైతుల సేవ కోసమే ఏర్పాటైన రైతుల ఉత్పత్తి సంఘానికి కొనుగోలు కేంద్రం కేటాయిస్తే రైతులకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో దళారీ వ్యవస్థ వల్ల రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోయిన సంగతిని గుర్తు చేశారు గత రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం విత్తనం నుండి విక్రయించే వరకు రైతులకు తోడుగా ఉంటామని రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి న్యాయం చేయలేక పోయింది అన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం ఆరు నెలలు కాలం దాటిన వారికి డబ్బులు చెల్లించలేక పోయిందన్నారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కందులు విక్రయించిన పది రోజులకే ఆధార్ అనుసంధానంతో ఉన్న బ్యాంకు ఖాతాకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్లో కందుల ధర 6 వేలకు పడిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి రైతుకు కనీసం మద్దతు ప్రభుత్వం ధర 7550 గా కొనుగోలు చేయడంతో రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోవు రోజులలో దేశంలో శనగ పంటను కూడా కొనుగోలు చేసే కేంద్రాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తాయని తెలిపారు. ఏపీ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పరిమళ జ్యోతి మాట్లాడుతూ రైతులు దళారీల బారిన పడకుండా ప్రభుత్వమే లేదుగా రైతుల నుండి కందులను కొనుగోలు చేసేందుకు జిల్లాలో ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు అందులో భాగంగా ప్రొద్దుటూరులో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని మైదుకూరు దువ్వూరు కాజీపేట చాపాడు ప్రొద్దుటూరు రాజుపాలెం మండలాలలోని కంది రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రాలలో కందులను విక్రయిస్తున్నామని ఆధార్ నంబర్తో సహా నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. నమోదు చేసుకున్న రైతులకు ఎంత మోతాదులో కొనుగోలు చేసే క్వింటాళ్లు అదేవిధంగా రైతులు ఎప్పుడు కందులను కొనుగోలు కేంద్రానికి తేవాలో షెడ్యూల్ కూడా వివరిస్తుందన్నారు. ఆర్బికెలో నమోదైన షెడ్యూల్ ప్రకారమే ఏపీ మార్క్ ఫెడ్ రూపొందించిన నాణ్యత ప్రమాణాలతో కందులను కొనుగోలు కేంద్రానికి తీసుకురావలసి ఉందని రైతులకు విజ్ఞప్తి చేశారు. డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ మార్క్ ఫెడ్ సూచించిన విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి ఆర్బికేలో నమోదైన షెడ్యూల్ ప్రకారము కందులను కొనుగోలు కేంద్రానికి తరలించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన ఈ అవకాశాన్ని కంది పంట రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర అధ్యక్షులు రైతు ఉత్పత్తి సంఘం అధ్యక్షులు ఉమ్మడి సహదేవరెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్‌రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సివి జయలక్ష్మి బిజెపి నాయకులు భాస్కర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావు కిరణ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములలో, అక్రమ నిర్మాణాలు



ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలు

పీలేరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

పట్టణ శివారుల్లో కొందరు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ వాటిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 72/2లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. అత్యంత ఖరీదైన ప్రాంతమైన సర్వే నెంబరు 72/2లో సుమారు 2.50 సెంట్ల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలాన్ని గతంలో ఒకరికి కట్టబెట్టారన్న నిర్ధారణతో అప్పటి తహశీల్దార్ ఖాదర్ షరీఫ్ ను చిత్తూరు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం జరిగింది. అనంతరం ఆ స్థలంలో ఇది ప్రభుత్వ భూమి అని పేర్కొంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే కొన్నేళ్లుగా మిన్నకుండిన భూ ఆక్రమణదారులు ఇటీవల నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో స్థానికులు కొందరు జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ కు ఫిర్యాదు చేశారు. జేసీ ఆదేశాలతో సోమవారం స్థానిక రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్రమ నిర్మాణ పనులను ఆపాలని హెచ్చరించారు. అయినా నిర్మాణ పనులు కొనసాగిస్తుండడంపై స్థానికంగా పలు విమర్శలు వస్తున్నాయి. దీనిపై తహశీల్దార్ భీమేశ్వరరావు వివరణ ఇస్తూ ఆ స్థలంపై విచారణ నిర్వహించి, అందుకు సంబంధించిన నివేదికను జిల్లా అధికారులకు పంపుతామని తెలియజేశారు.

## గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ



యర్రగుంట్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

యర్రగుంట్ల పరిధిలోని కలమల్ల 1 గ్రామ సచివాలయంను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని సిమెంట్ రోడ్డు మీద మురికి నీరు ప్రవహించడం గమనించి, పంచాయతీ కార్యదర్శి వారితో కలిసి వెళ్ళి ఇంటి యజమానులకు మురికి నీరు రోడ్డు మీద వదలడం వల్ల ప్రజలు జారి కింద పడటం తోపాటు ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నది ,కావున ఎవరు కూడా ఇంట్లో మురికి నీరు రోడ్డు మీదకి వదల వద్దు అని తెలిపా.ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్ కు రోడ్డు మీదకి మురుగు నీరు వదలకుండా ఇంటి యజమానులకు సోక్ పిట్ ఏర్పాటు చేయించాలి అని ఆదేశించారు. కలమల్ల గ్రామం లో ఇంకా ఎవరికైనా ప్రజలకి సోక్ పిట్ అవసరం ఉన్నట్లు ఐతే వారి వివరాలు సేకరించి తనకి పంపించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలమల్ల పంచాయతీ కార్యదర్శి హరినాథ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మరియు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలో ఉంటేనే క్రైస్తవులకు లబ్ధి



యర్రగుంట్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

క్రైస్తవ మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాసు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయం నందు జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటేనే అన్ని వర్గాల ప్రజలు బాగుపడతారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు జరగబోవు బడ్జెట్ సమావేశాల్లో క్రైస్తవుల అభివృద్ధి కోసం రూ.150 కోట్లు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జగట విజయ శేఖర్, దీపక్, మాజీ ఎంపీటీసీ మంగపట్నం వరప్రసాద్, కేశవ నారాయణ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు జయ ప్రకాష్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో వైఎస్ జగన్‌కు షాక్

### వైసిపి కౌన్సిలర్ సాహీదతో పాటు 20 కుటుంబాలు చేరిక



పులివెందుల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :

పులివెందులలో వైసిపి అధినేత జగన్ మోహన్‌రెడ్డికి తొలి షాక్ తగిలింది. రోజు రోజుకు వైసిపి శ్రేణులు తెదేపా సైకిల్ ఎక్కుతున్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి సమక్షంలో మున్సిపాలిటీలోని 30 వ వార్డుకు చెందిన వైసిపి కౌన్సిలర్ షాహీద తో సహా 20 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపాలిటీలో వైసిపి పార్టీకి తొలి దెబ్బ తగిలింది. మరో అరుమంది కౌన్సిలర్లు టీడీపీ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం. వైసిపి ప్రభుత్వంలో బీసీలకు ఒక్క సబ్సిడీ లోనూ కూడా ఇవ్వలేదని బీసీలకు సరైన న్యాయం జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ లకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం జరుగుతోంది అని కూటమి ప్రభుత్వం ద్వారా బీసీ లకు జరుగుతున్న లబ్ధిని చూసే పార్టీలో చేరామని షాహీద, ఆమె భర్త సిద్దయలు అన్నారు. అనంతరం తూగుట్ల మధు సూధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వలన ప్రజలకు మేలు జరుగుతోంది అని ముఖ్యంగా గత ప్రభుత్వంలో బీసీలకు ఒరిగింది లేదు అని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే సబ్సిడీపై బీసీలకు రుణాలు మంజూరు చేసిందని బీసీల సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చేరికలు అనేవి నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ నెలాఖరులో చిన్న రంగాపురం పులివెందుల పట్టణం లోనూ మరిన్ని చేరికలు జరగనున్నాయన్నారు. ప్రజలకు మంచి చేసే తెదేపాను బలోపేతం చేసి మున్సిపాలిటీలో తెదేపా గెలుపు వచ్చేలా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు తూగుట్ల సిద్ధారెడ్డి, రామచంద్రా రెడ్డి తదితరులు. పాల్గొన్నారు.

## భూమి గల ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



మండలంలోని రంపతాడు, మొయిళ్లకాల్వ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి జీపీ ఓబులేసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు సరైన లబ్ధిదారులను గుర్తించి పథకాలు వర్తింపజేయుటకు కొత్తగా ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ కోసం భూమి ఉన్న ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డు లింకు చేసిన ఫోన్ నెంబరు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్‌కుమార్, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సిద్దవటం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



సిద్దవటంలోని ఎగోపేట 1 వార్డు సాక్ష్యం అంగన్‌విఆడీ కేంద్రంలో మంగళవారం పిల్లల తల్లిదండ్రులకు, యుక్త వయసు మహిళలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం మరియు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్, ఏర్పి, నారమేంట్, డెవలప్‌మెంట్ సొసైటీ ప్రైవేట్ సంస్థ కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు అత్యాచారాలు, చట్ట రీత్యా నేరమని పల్లె ప్రాంతాల్లో కొంత మందికి అవగాహన లేకుండా వివాహాలు చేస్తున్నారని మహిళలకు వివాహ వయసు 18 సంవత్సరాలు, పురుషులకు 21 పైబడి ఉండాలని కొంత మంది నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలను ఇళ్లలో పని చెయించడం చట్ట రీత్యా నేరమని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరోజినీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ కన్వర్షన్ స్థలాన్ని పరిశీలించిన కడప ఆర్డీవో

సిద్దవటం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



సిద్దవటం కడప పోరుమామిల్ల రహదారిలోని సర్వే నెంబర్ 378, 370, 574/1, 575/2లోని భూమిని ల్యాండ్ కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆ స్థలాన్ని కడప ఆర్డీవో జాన్ ఇర్విన్‌తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ఎస్ఆర్, 1బి వంటి రికార్డులను పరిశీలించారు. భూమికి సంబంధించిన హద్దులు తనిఖీ చేశారు. భూమిని ఆనుకొని ఉన్న వంక ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవిలత సోమవారం మాట్లాడుతూ సిద్దవటం రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 378, 370, 574/1, 574/2 సర్వే నెంబర్ల నందు ఆర్డీవో పరిశీలించి భూమికి సంబంధించిన ఆర్ఎస్ఆర్ రికార్డులు, హద్దులు తనిఖీ చేశారన్నారు. వారు కొనుగోలు చేసిన పట్టా భూమిలో ల్యాండ్ కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఎటువంటి అక్రమాలు జరగలేదన్నారు. భూమికి సంబంధించిన పత్రాలు పరిశీలించామని రెవెన్యూ హద్దుల ప్రకారమే భూమి చదును చేశారని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో శంకర్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌బాబు, వీఆర్వో కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీతో, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి



బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ తో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. మంగళవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ తో టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. సూపర్ సిక్స్ హామీల భాగంగా మెగా డీఎస్సీ సంతకం చేశారు కానీ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగలను మోసం చేస్తున్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కె మస్తాన్ షరీఫ్, ఎస్‌కే ఆదిల్, బద్వేల్ రూరల్ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక నిర్మాణాలు స్వచ్ఛంధంగా తొలగించండి



బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 11 , ప్రభాతవార్త

రోడ్డు మీదకు తాత్కాలిక ఆక్రమణ నిర్మాణాలు చేపట్టడం ద్వారా ట్రాఫిక్ కి అంతరాయం కలిగి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అక్రమ నిర్మాణాలు తక్షణమే స్వచ్ఛంధంగా తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన సిబ్బందితో కలిసి ప్రధాన రోడ్లలో మీ పలు నిర్మాణాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై నిర్మించిన అక్రమ నిర్మాణాలుతొలగించాలని ఇదివరకే చాలా చాలా సార్లు తెలియజేయడం జరిగిందని, స్టెప్స్, డ్రైనేజ్‌లను ఆక్రమించడం, ముందుకు రేకులు వేసుకోవడం వంటి చేపట్టరాదన్నారు. అట్లు చేపడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. షాప్‌లలోని వస్తువులు రోడ్డుమీద పెట్టడం వంటివి చేయరాదన్నారు. పట్టణ సుందరీకరలో భాగంగా షాప్‌లకు వార్డుల ముందుభాగంలో డ్రమ్ములు, పాత పట్టలు కట్టడం, తడికలు, పాత రేకులు ముందుకు పెట్టి పట్టణ సుందరీకరణ దెబ్బ తీయరాదన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తోపాటు రెవిన్యూ ఆఫీసర్ రఘునాథ్‌రెడ్డి, రెవెన్యు ఇన్‌స్పెక్టర్ ఖాజా హుస్సేన్, పోలీసు సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగర దీపికలు తొలగింపుపై పోరాటం చేస్తాం



ప్రొద్దుటూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పురపాలక సంఘంలో పనిచేస్తున్న నగర దీపికలు 25 మందిని తొలగింపును తీవ్రంగా ఖండిస్తూ రాబోయే కౌన్సిల్ సమావేశాల్లో వారి కోసం పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భరోసా కల్పించారు మంగళవారం తన నివాసంలో పురపాలక నగర దీపికలు 25 మంది కలిసి వారి గోడును వెల్లబోసుకున్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ తమను పిలిపించి మార్చి నుండి 25 మంది నగర దీపికలను తొలగిస్తున్నామని తెలిపారని వారి బాధలు విన్నవించుకున్నారు. సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మిమ్ములను తొలగించకుండా ఉండేందుకు మార్చిలో జరగబోయే మున్సిపల్ సమావేశంలో పోరాటం చేస్తామని వారికి ధైర్యం చెప్పి పంపించారు.

## చలపతి నాయుడు మృతి పార్టీకి తీరని లోటు



చలపతి నాయుడు అంత్యక్రియల్లో పాల్గొన్న జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ః

మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఆయన అంత్యక్రియలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పాల్గొని ఆయన పార్థివ దేహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చలపతి నాయుడు సీనియర్ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా పలు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందినట్లు కొనియాడారు. తంబళ్లపల్లి మండలంలో ఓ సీనియర్ నాయకుడిని తెలుగుదేశం పార్టీ కోల్పోవడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్, మాజీ జెడ్పిటిసిరామచంద్ర, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ నాయుడు, కృష్ణమూర్తి నాయుడు, సుధాకర్ రెడ్డి, రామలింంగారెడ్డి, సామి రెడ్డి,ఆదిరెడ్డి, కుమార్ నాయుడు, జైపాల్ నాయుడు, సోమశేఖర్, జయరాం రెడ్డి, ఆనంద్, ధన శేఖర్, మ్యూజికల్ శివ, శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాఘ మాసంలో వైభవంగా ఆంజనేయ స్వామికి విశేష పూజలు

బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



మాఘమాసం పురస్కరించుకొని పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశ చార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూర అర్చన, స్వామివారికి వడమాల పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది,ప్రత్యేక అభిషేక దాతలు తులసి వెంకట శివ నారాయణ సతీమణి ఇందు మతి,సరాబు పెంచలయ్య సతీమణి లక్ష్మీ దేవి, నూక శ్రీనివాసులు సతీమణి విజయలక్ష్మి, మాలే పాటి సుధాకర్ సతీమణి సుప్రియ కుటుంబ సభ్యులు సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది, మాఘమాసం సందర్భంగా మంగళవారం ఆంజనేయస్వామికి ప్రీతికరమైన రోజు కాబట్టి తెల్లవారుజామునండి పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు వల్లంపండు వెంకటరమణ, కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ మరియు ముచ్చర్ల ప్రవీణ్ కుమార్, సుజాత, కుమారితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

